ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

ఆదివారం 25 అక్టోబర్ 2026 | Sunday 25 octobar 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 187 | Vol.No 28 Issue No .187 | www.visionandhra.in

## కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం వాయిదా..

*మహారాష్ట్రకు సీఎం రేవంత్ రెడ్డి*

- సోమవారం జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం వాయిదా
- తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు బోర్డు నిర్ణయం
- సీఎం రేవంత్ రెడ్డి ముంబై పర్యటన కారణంగా అధికారులు హాజరుకాలేరని వెల్లడి
- మంగళవారానికి సమావేశాన్ని తిరిగి షెడ్యూల్ చేసిన కేఆర్ఎంబీ



హైదరాబాద్, అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల పంపిణీపై చర్చించేందుకు సోమవారం (అక్టోబర్ 26) జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు

మిగతా2లో..



# తెలంగాణపై కరువు పిడుగు

## *18 జిల్లాలు, 331 మండలాలు తల్లడిల్లుతున్నాయి!*

- ముందస్తు హెచ్చరికలు బేఖాతరు చేసిన సర్కార్ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో దుర్భిక్ష విలయం...
- 21,500 చెరువుల్లో కేవలం 550 లో మాత్రమే నీరు...
- ఏకంగా 6,123 చెరువుల్లో చుక్క నీరు లేదు...
- కృష్ణా, గోదావరి నదులు నిండుగా ప్రవహించినా నీరు ఎత్తిపోయని ఘోర నిర్లక్ష్యం...
- నదుల్లో ప్రవాహం తగ్గాక చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు ప్రయత్నం...
- ఉత్తర తెలంగాణతో పోలిస్తే దక్షిణ తెలంగాణలో మరింత తీవ్ర దుర్భిక్షం...
- అటవీ ప్రాంతాల్లో సైతం తీవ్ర నీటి ఎద్దడి...
- అల్లాడుతున్న వన్యప్రాణులు, కన్నీరు మున్నీరు ముంతుతున్న రైతులు

తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర):

రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తోంది. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. వానకాలంలో 24 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ప్రాథమిక సమాచారం ప్రకారం రాష్ట్రంలో 331 మండలాల్లో కరువు పరిస్థితులు ఉన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది తీవ్ర కరువు పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉన్నదని వాతావరణ నిపుణులు ముందుగానే అంచనా వేశారు. గతంలో ఏ సంవత్సరాల్లో ఎల్ నినోతో ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి, ప్రస్తుత పరిస్థితి ఎలా ఉండబోతున్నదో వివరించారు. వానకాలం ముందే నిపుణులు హెచ్చరించినప్పటికీ సర్కార్ పెడచెవిన పెట్టింది. కురిసిన ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టాల్సిందిపోయి నిర్లక్ష్యంగా వ్యవహరించింది.



*నదులు నిండుగా ఉన్నా నిర్లక్ష్యం మీనమేషాలు లెక్కించారు:*

ఒక సమయంలో కృష్ణా, గోదావరి నదులు నిండుగా ప్రవహించినప్పటికీ ఆ నీటిని ఎత్తిపోయకుండా మీనమేషాలు లెక్కించింది. నీటిని ఎప్పటికప్పుడు ఎత్తిపోసి రిజర్వాయర్లు, చెరువులు నింపాలని

మిగతా2లో..



## మీరు తాగే నీళ్ల బాటిలే మీ ఆరోగ్యానికి శత్రువా?

- ప్లాస్టిక్ లో దాగిన ముప్పు, స్టీల్ లో దాగిన భద్రత, రాగి, గాజు, మట్టి లో దాగిన ఆరోగ్య రహస్యం..
- ఆరోగ్య నిపుణులు చెప్పిన నిజాలు..

తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర): రోజంతా హైడ్రేట్ గా ఉండాలని మనం రకరకాల వాటర్ బాటిళ్లను వాడుతుంటాం. ఆఫీసుకు, స్కూలుకు, జిమ్ కు, ప్రయాణాలకు ఒక బాటిల్ తీసుకెళ్లడం మనకు అలవాటైపోయింది. కానీ ఒక్కసారి ఆలోచించారా? మనం ప్రతిరోజూ నోట్లో పోసుకునే ఆ నీళ్లు ఏ బాటిల్ లో ఉన్నాయి? ఆ బాటిల్ మన ఆరోగ్యాన్ని కాపాడుతోందా? లేక నెమ్మది నెమ్మదిగా అనారోగ్యంపాలు చేస్తోందా? ప్లాస్టిక్, స్టెయిన్ లెస్ స్టీల్, రాగి, గాజు మరియు మట్టి బాటిళ్లలో ఏది రోజువారీ వాడకానికి అత్యంత సురక్షితమో ఇప్పుడు తెలుసుకుందాం.

మిగతా2లో..

## రక్షణ రంగానికి తెలంగాణను అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ..
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి
- త్వరలో ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 2.0 విడుదల..
- పెట్టుబడులను రెట్టింపు చేయాలని పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్: భారతదేశ రక్షణ పరిశ్రమకు తెలంగాణను అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రక్షణ రంగంతో పాటు స్పేస్, ఏరోస్పేస్, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధస్సు (ఏఐ), డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే రూపొందించుకున్న ప్రణాళికలను రెట్టింపు చేయాలని పారిశ్రామికవేత్తలు, రక్షణ రంగ



సంస్థల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన సహకారాన్ని అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా

మిగతా3లో..



## రూ.150 కోట్లతో మూడు మండలాల్లో శాశ్వత కరువు నివారణ ప్రాజెక్టు

- మిడ్జిల్, ఉప్పునూతల, మక్తల్ మండలాల ఎంపిక
- నీటి వనరుల సమర్థ వినియోగం, రైతుల జీవనోపాధి మెరుగుదలకు ప్రాధాన్యం

హైదరాబాద్, అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర): తెలంగాణలో కరువు ప్రభావాన్ని తగ్గించి, రైతులు, గ్రామీణ ప్రజలకు శాశ్వత పరిష్కారాలు చూపించే లక్ష్యంతో రూ. 150 కోట్లతో మూడు

మిగతా2లో..

## కాంగ్రెస్ నే వదిలేస్తున్నా.. కాంగ్రెస్ నే హెచ్చరిస్తున్నా!

- టీడీపీ-ఆర్.ఎస్.ఎస్ -బీజేపీ వాళ్లే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శాసిస్తున్నారు...
- రాహుల్ గాంధీకి హెచ్చరిస్తూ నిష్క్రమణ...
- రైతుబంధు దోపిడీపై భార్గవ్ దేశ్ పాండే ఫైర్..
- పదేళ్లు జెండా మోసిన నేనే బయటకు...
- రాక్షస పాలనకు స్వస్తి...
- యువతంతా కేటీఆర్ వైపు..
- ఆదిలాబాద్ లో రాజకీయ భూకంపం

తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 24(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాజకీయాల్లో భూకంపం. కాంగ్రెస్ పార్టీ కోసం పదేళ్లు ప్రతిపక్షంలో జెండాలు మోసిన యువ



నాయకుడే ఇప్పుడు సొంత ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. మూడు సంవత్సరాల్లో మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిన ఘనత

మిగతా2లో..

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం - మంత్రి పొంగులేటి స్పష్టం

- రెండు దశాబ్దాల నిరీక్షణకు తెర..
- చట్టపరమైన చిక్కులు లేకుండా నివాసయోగ్య ప్రాంతంలో స్థలాలు...
- ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది..

తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర): తెలంగాణలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.

దాదాపు రెండు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న సమస్య ఇది.

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2008లో జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని మంత్రి గుర్తుచేశారు. అయితే ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్ లో ఉండటంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే

మిగతా2లో..

## జెండా మోసినోడి కన్నీరు కాంగ్రెస్‌కు చుక్కాని లేదు!

### *రాష్ట్ర వ్యాప్తంగా పాత కార్యకర్తల్లో భారీ అసంతృప్తి పేలుడు*

- పదేళ్లు కష్టపడినోళ్లకే అవమానం
- నియోజవర్గ ఎమ్మెల్యేలు పూర్తిగా పట్టించుకోవడం మానేశారు..
- చిన్న చిన్న సమస్యలకు కూడా సమాధానం లేదు..
- ఫోన్ చేస్తే పీఏలు బిజీ అంటూ తప్పించుకుంటున్నారు..

తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి భగ్గుమంటోంది. మొదటినుంచి కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన, పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి

మిగతా2లో..




## 'ఇండియా' కూటమి ర్యాలీ వద్దు..

### రూ. 10,000 కోట్ల నష్టం వస్తుంది!

: రాహుల్ గాంధీకి వ్యాపారుల విజ్ఞప్తి



ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబర్ 1న 'ఇండియా' కూటమి నిర్వహించ తలపెట్టిన భారీ ర్యాలీని వాయిదా వేయాలని వ్యాపార వర్గాలు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని కోరాయి. దీపావళి పండగ సీజన్‌లో ఈ ర్యాలీ నిర్వహిస్తే సుమారు రూ.10,000 కోట్ల మేర వ్యాపార నష్టం వాటిల్లుతుందని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి

మిగతా2లో..

## స్థానిక ఎన్నికలపై జగన్ ది 'హిట్ అండ్ రన్' ధోరణి

- వైసీపీ హయాంలో జరిగిన ఘటనలపై 'అదే హింస.. అవే అబద్ధాలు' పేరుతో బుక్‌లెట్ విడుదల
- గత ఐదేళ్లలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని చంద్రబాబు ఆరోపణ
- ప్రజల నమ్మకంతో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నామని వెల్లడి
- కోల్పోయిన బ్రాండ్ ఏపీని పునరుద్ధరించి, పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని స్పష్టీకరణ

వైసీపీ అధినేత జగన్ తీరుపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో జగన్ 'హిట్ అండ్ రన్' విధానాన్ని అవలంబించారని, క్రిమినల్ లిటిగెంట్‌గా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఘటనలపై 'అదే హింస.. అవే అబద్ధాలు.. అవే అరాచకాలు..' పేరుతో ఓ బుక్‌లెట్‌ను, సంబంధిత వీడియోలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా



క్షీణించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో నక్సల్స్, రాయలసీమలో ఫ్యాక్షన్ గొడవలు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే, గత ప్రభుత్వ

మిగతా2లో..

## ఊరుకొండ దేవాలయంలో పూజారుల దౌర్జన్యం మహిళా ఉద్యోగిపై బూతు పురాణం

- గత ఆరు నెలల నుండి మహిళా ఉద్యోగిని టార్గెట్
- ట్రస్ట్ తీర్మానాన్ని గాలికి వదిలి గర్భగుడిలోనే రాజ్యం
- భక్తుల నుండి అధిక వసూళ్ల ఆరోపణ
- ఈవో మౌనం, రాజకీయ అండదండల చర్చ

తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 24 (విజన్ ఆంధ్ర): దేవుడి గడపలో భక్తి కాదు, దౌర్జన్యం రాజ్యమేలుతోందా అనే ఆరోపణలు నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ పేట దేవస్థానంలో బలంగా వినిపిస్తున్నాయి. అదే దేవాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగిపై పూజారి అనుచితంగా



ప్రవర్తించాడని, మహిళా ఉద్యోగి అని కూడా చూడకుండా బండబూతులు తిడుతూ మానసికంగా బాధపెట్టాడని ఆరోపణలు వస్తున్నాయి.

మిగతా2లో..